పిల్లలే హరితదూతలు

గ్రీన్ చాలెంజ్‌కు కేసీఆర్ హరితహారమే స్ఫూర్తి

- శ్రీ కల్పతరు సంస్థాన్ విశిష్ట పురస్కారం అందుకున్న మాజీ ఎంపీ సంతోష్‌కుమార్
- రాజస్థాన్ గవర్నర్ చేతుల మీదుగా ప్రదానం

జైపూర్‌లో శ్రీకల్పతరు సంస్థాన్ గ్రీన్ ఐడల్ అవార్డు కార్యక్రమంలో మాట్లాడుతున్న గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్‌కుమార్

హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): ఆకుపచ్చని హరితవ్యాప్తికి పిల్లలే దూతలని గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. విత్తనం నుంచి మొక్క, మొక్క నుంచి మహావృక్షం ఎదిగినట్టుగానే, పర్యావరణ బ్రాండ్ అంబాసిడర్లుగా పిల్లలు ఎదుగుతూ తమ పరిసరాలను హరితమయం చేస్తారని, అందుకు పెద్దలు సహకరించాలని ఉద్బోధించారు. రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో శనివారం నిర్వహించిన శ్రీకల్పతరు సంస్థాన్ గ్రీన్ ఐడల్ అవార్డు కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. తన పదవీకాలంలో దేశంలోనే అత్యధిక మొక్కలు నాటడమే కాకుండా, నాటేందుకు ప్రేరణగా నిలిచినందుకు శ్రీకల్పతరు సంస్థాన్ మాజీ ఎంపీ సంతోష్‌కుమార్‌కు విశిష్ట పురస్కారం అందజేసింది. ఆయనకు రాజస్థాన్ గవర్నర్ హరిబావ్‌బాగ్డే అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన హరిత హారం కార్యక్రమం తాను చేపట్టిన గ్రీన్ ఇండియా చాలెంజ్‌కు స్ఫూర్తి అని వివరించారు. కేసీఆర్ చేపట్టిన 'తెలంగాణకు హరిత హారం' కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో గ్రీన్ కవర్ పెరిగిందని తెలిపారు. పర్యావరణ ప్రాముఖ్యంపై విద్యార్థులు, చిన్నారుల్లో ఆసక్తి పెంచేందుకు వారి కరిక్యులంలో పర్యావరణ అంశాలను బోధించడంతోపాటు వారికి క్షేత్రస్థాయి కార్యక్రమాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యావరణ హితానికి అనువైన కార్యాచరణను పిల్లల నిత్య జీవితంలో భాగం చేయాలని అభిలషించారు. అనంతరం రాజస్థాన్ గవర్నర్ గ్రీన్ బచ్‌పన్ చాంపియన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మహారాష్ట్ర అటవీ శాఖ మంత్రి సుధీర్ ముంగటివార్, ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియా విష్ణులంబా తదితరులు పాల్గొన్నారు. అనంతరం పర్యావరణం కోసం పని చేస్తున్న పలు సంస్థలను, పర్యావరణవేత్తలను సన్మానించారు.

మాజీ ఎంపీ సంతోష్‌కుమార్‌కు అవార్డు అందజేస్తున్న రాజస్థాన్ గవర్నర్ హరిబావ్‌బాగ్డే

గుండె చికిత్స విజయవంతంగా పూర్తి చేసుకున్న చిన్నారితో మాట్లాడుతున్న హరీశ్‌రావు

ప్రభుత్వం కన్నా గొప్పగా సత్యసాయి సేవలు

- పసిపిల్లల పాలిట సంజీవనిగా మారింది
- ఇది నిజంగా సత్యసాయి ఇచ్చిన వరం: హరీశ్‌రావు

కొండపాక కుకునూరుపల్లి, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): "నిజంగా ఈ రోజు నా జన్మ ధన్యమైంది. గుండె జబ్బులతో బాధపడే చిన్నారులకు ఆపరేషన్ చేసి పునర్జన్మను ప్రసాదిస్తున్న సత్యసాయి సంజీవని సేవలో నేను కూడా భాగమైనందుకు నా మనస్సు తృప్తితో నిండిపోయింది" అని మాజీమంత్రి హరీశ్‌రావు ఆనందం వ్యక్తంచేశారు. శనివారం సిద్దిపేట జిల్లా కొండపాక శివారులోని సత్యసాయి సంజీవని సెంటర్ ఫర్ చైల్డ్ హార్ట్‌కేర్ అండ్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రభుత్వ మాజీసలహాదారు కేవీ రమణాచారి, బీఆర్‌ఎస్ నేతలు యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి, సత్యసాయి ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాస్‌రావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఓపెన్ హార్ట్ సర్జరీ పూర్తి చేసుకున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులను హరీశ్‌రావు ఆత్మీయంగా పలకరించారు. అనంతరం మాట్లాడుతూ "మానవసేవే మాధవసేవ అనే మాటను మాటల్లోనే విన్నాను. ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నా. భగవాన్ మధుసూదనసాయి, ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసరావు, కేవీ రమణాచారి విజ్ఞప్తి మేరకు కళాశాల వార్షికోత్సవానికి వచ్చాను. సత్యసాయి ట్రస్ట్ ద్వారా వైద్యసేవలను అందించాలని భగవాన్ సత్యసాయిని కోరాను. గుండె జబ్బులతో బాధపడే చిన్నారులకు వైద్యం అందించే దవాఖాన ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తి మేరకు దేశంలో ఐదో చైల్డ్ కేర్ అండ్ రీసెర్చ్ సెంటర్‌ను ఇక్కడ నిర్మించారు. అప్పుడు ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రిగా ఉన్న నేను నా శక్తి మేరకు భాగస్వామి అయ్యాను. ఇంత అదృష్టాన్ని కలుగజేసిన భగవాన్ మధుసూదన సాయికి రుణపడి ఉంటాను"అని తెలిపారు. దవాఖాన ఏర్పాటుకు కృషి చేసిన కేవీ రమణాచారిని హరీశ్‌రావు అభినందించారు.

మొండిచెయ్యి చూపి పండుగనా?

మొదటిపేజీ తరువాయి...

ఇక కౌలు రైతులు, ఉపాధి కూలీల రైతుభరోసాకు అతీగతీలేదని శనివారం ఎక్స్ వేదికగా దుయ్యబట్టారు. కేసీఆర్ ప్రారంభించిన రైతుబీమాను కూడా కాంగ్రెస్ తమ పేటెంట్ అని గప్పాలు కొట్టుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. పాలమూరు సభలో రేవంత్‌రెడ్డి ప్రసంగం వింటే అక్కడి రైతులపై ప్రేమ కంటే గిరిజనుల నుంచి భూముల సేకరణలో ఘోరంగా విఫలమయ్యామనే ఆవేదనే కనిపించిందని దెప్పిపొడిచారు. 'అభివృద్ధి జరగాలంటే నష్టపోవాలని చెప్పు రైతులను బెదిరిస్తున్నవు..పాలమూరు బిడ్డగా ఇది నీకు న్యాయమా రేవంత్ రెడ్డీ?' అంటూ నిలదీశారు. 'ఓసారి ఫార్మాసిటీ అని గెజిట్ ఇచ్చి, బీఆర్‌ఎస్ పోరాటంతో దిగొచ్చి, ఇప్పుడు పారిశ్రామిక కారిడార్ అని ప్రచారం చేయడం, ఎటు వాటమైతే అటు మాట్లాడడం నీకే చెల్లింది' అని నిష్ఠూరమాడారు. ఫార్మాసిటీ వద్దంటూ లగచర్లలో లడాయి చేసిన గిరిజనులను జైలుకు పంపి, ఇప్పుడు సొంత జిల్లా ప్రజలపై మొసలి కన్నీళ్లు కార్చడం ఎంత వరకు సబబని నిలదీశారు. రుణమాఫీ చేస్తానని నూటొక్క దేవుళ్లపై ఒట్టుపెట్టి తప్పినట్టే ఇప్పుడు పాలమూరు రైతులకు ఇచ్చిన మాట తప్పవు

నీకు ఇప్పటికే కాంగ్రెస్ తత్వం బోధపడ్డట్టు ఉన్నది.. మళ్లీ అవకాశం వస్తాదా? రాదా? అని భయపడుతున్నట్టున్నవ్.. అసెంబ్లీకి రమ్మని తెగ పిలుస్తున్నవ్.. మేం కూడా అందుకోసమే ఎదురు చూస్తున్నం. ఏడాది పాలనలో నీ అసలు రంగును అసెంబ్లీలో బయటపెట్టేందుకు సిద్ధంగా ఉన్నం. మైక్ కట్ చేయకుండా సమయం కేటాయించే దమ్ముందా..రేవంత్‌రెడ్డీ? -హరీశ్‌రావు

పాలమూరుకు ఏం చేసినవు? ప్రశ్నించే హక్కు నీకెక్కడిది? కాంగ్రెస్ పాలనలో వలసలు, ఆకలి చావులకు నిలయంగా మారిన పాలమూరు తలరాతను మార్చింది కేసీఆరేనన్న విషయం గుర్తుపెట్టుకో.. మీ పాలనలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే.. -హరీశ్‌రావు

కదా? అని ప్రశ్నించారు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల కింద 2014లో 27 వేల ఎకరాలు సాగైతే, దాన్ని ఆరున్నర లక్షల ఎకరాలకు పెంచింది కేసీఆరేనని గుర్తుచేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించి 90 శాతం పూర్తి చేస్తే, మిగిలిన పనులు పూర్తిచేయలేక రేవంత్ చోద్యం చూస్తున్నారని దుయ్యబట్టారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 5 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే ఆ ఘనతను కూడా కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.

రేవంత్..రాజీనామాకు సిద్ధమా?

'కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యెకరాల ఫాంహౌస్ ఉన్నదని రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్పడం కాదు దమ్ముంటే నిరూపించాలి, లేదంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలి' అని హరీశ్‌రావు సవాల్ విసిరారు. రేవంత్‌రెడ్డి ఏడాది పాలనలోని అసలు రంగును అసెంబ్లీలో బయటపెడుతామని.. అందుకు రేవంత్‌రెడ్డికి సమయం కేటాయించే దమ్ముందా అని ప్రశ్నించారు. 'అబద్ధాలతో ఏడాది నడిపించావు, ఇంకెంతోకాలం మోసచేయలేరనే విషయాన్ని గుర్తుపెట్టుకో' అని హితవు పలికారు.

బీఆర్‌ఎస్ పోరాట ఫలితమే కోచ్‌ఫ్యాక్టరీ

- కాంగ్రెస్ నేతల పాత్ర శూన్యం
- కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా అప్‌గ్రేడ్ చేయాలి
- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ డిమాండ్

కాజీపేట, నవంబర్ 30 : బీఆర్‌ఎస్ పార్టీ గల్లీ నుంచి ఢిల్లీ వరకు దశలవారీగా చేసిన పోరాటాల ఫలితంగానే కాజీపేటకు రైల్వే ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ సాధ్యమైందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. హనుమకొండ జిల్లాలోని కాజీపేట రైల్వేస్టేషన్ ఎదుట ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజల 45 ఏండ్ల ఆకాంక్ష మేరకే కాజీపేటలో రైల్వే ఇంటిగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ మంజూరైందని అన్నారు. కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ రావడంలో కాంగ్రెస్ పాత్ర శూన్యం పేర్కొన్నారు. ఇందులో స్థానికులకు 60 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కాజీపేట నుంచి తరలిపోతున్న పలు రైల్వే ముఖ్య కార్యాలయాలను కాపాడిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీదేనని ఆయన స్పష్టం చేశారు. అన్ని అర్హతలున్న కాజీపేట రైల్వే జంక్షన్‌కు రైల్వే డివిజన్ హోదా కల్పించాలని డిమాండ్ చేశా రు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో కాజీపేట అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేసినట్టు తెలిపారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజ య్ భాస్కర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

విగ్రహ స్వరూపం మార్చితే ఊరుకోం

- అక్కసుతోనే అస్తిత్వంపై దాడి
- కేసీఆర్ చరిత్రను చెరిపే కుట్రలు
- ఆంధ్రా పాలకుల మెప్పుకే మార్పులు
- బీఆర్‌ఎస్ నేత దాసోజు శ్రవణ్



హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తేతెలంగాణ): 'కేసీఆర్, ఆయన కుటుంబంపై అక్కసుతోనే సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ అస్తిత్వం పై దాడి చేస్తున్నరు.. ఇందులో భాగంగానే తెలంగాణ తల్లి విగ్రహ స్వరూపాన్ని మార్చే కుయుక్తులు చేస్తున్నరు.. విగ్రహ స్వరూపాన్ని మార్చితే ఎట్టిపరిస్థితుల్లో ఊరుకునేది లేదు' అంటూ బీఆర్‌ఎస్ హైదరాబాద్ ఇన్‌చార్జి దా సోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 2006లో కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన తర్వాత కేసీఆర్ అనేక మంది మేధావు లు, ఉద్యమకారులతో చర్చించి రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేసేందుకు రేవంత్‌రెడ్డి దుర్మార్గపు ఎత్తుగడలు వేస్తున్నారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలు మరి చి, ఆరు గ్యారెంటీలను ఎగ్గొట్టి, కేసీఆర్ చరిత్రను చెరిపే కుట్రలపైనే దృష్టిపెట్టారని దుయ్యబట్టారు. ఆంధ్రా పాలకుల మెప్పు కోసమే తెలంగాణ అస్తిత్వ చిహ్నాల్లో మార్పులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్‌తో కలిసి దాసోజు విలేకరులతో మాట్లాడారు. స్వాతంత్ర్యోద్యమంలో గాంధీ రూపొందించిన చరఖా, రాట్నం తరహాలోనే ప్రత్యేక రాష్ట్ర పోరాటాన్ని పతాకస్థాయికి తీసుకెళ్లేందుకు కేసీఆర్ తెలంగాణ తల్లి, బతుకమ్మ, ధూంధాంకు రూపకల్పన చేశారని గుర్తుచేశారు. కొత్తగా నిర్మించిన పార్లమెంట్ భవనంపై పెట్టిన అశోక చిహ్నంలోని సింహాల రూపాల్లో మార్పులు చేసిన ప్రధాని మోదీని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్, సోనియా తీవ్రంగా వ్యతిరేకించిన విషయాన్ని రేవంత్ మర్చిపోవడం విడ్డూరమన్నారు. ఆయన రాహుల్ పాట పాడుతూ మోదీ బాటలో నడుస్తున్నారని శ్రవణ్ ఎద్దేవా చేశారు. మేధావులు, కాంగ్రెస్ నేతలు రేవంత్‌రెడ్డి వికృత చేష్టలపై స్పందించాలని కోరారు.

మీకు కిరీటం ఉండాలె.. తెలంగాణ తల్లికి వద్దా?

'సీఎం రేవంత్ పేరు చివర రెడ్డి అనే కిరీటం ఉండాలి.. కానీ తెలంగాణ తల్లి తలపై కిరీటం ఉండద్దా? రాచరికపు పోకడల పేరిట కిరీటాన్ని తొలగించేందుకు ఆరాటపడుతున్న నువ్వు.. మరి రాష్ట్రంలోని వేలాది మంది దేవుళ్లపై ఉండే కిరీటాలను తొలగిస్తావా? ప్రతిపల్లెలో ఉన్న వేలాది తెలంగాణ విగ్రహాలను ధ్వంసం చేస్తావా?' అంటూ దాసోజు ప్రశ్నలు సంధించారు. చరిత్ర ఆనవాళ్లతో ఆటలాడితే నిప్పుతో చెలగాటమాడినట్టేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, సీఎంగా ఎన్నాళ్లు ఉంటా డో తెలియని రేవంత్..ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. లగచర్లలో ఫార్మా కంపెనీ భూ సేకరణ రద్దు చేసిన ముఖ్యమంత్రి, మరీ ఈ ఘటనలో బాధితులు, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిపై కేసులు ఎత్తివేయడంలేదెందుకని ప్రశ్నించారు.

పొన్నంను అడ్డంపెట్టుకొని మోసం: భిక్షమయ్యగౌడ్

ఎన్నికల ముందు గీత కార్మికులకు అనేక హామీలిచ్చి గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి, ఏడాదైనా ఏ ఒక్కటీ నెరవేర్చలేదని ఆలేరు మాజీ ఎమ్మె ల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ మండిపడ్డారు. గీతకార్మికులకు ఇచ్చే పరిహారాన్ని రూ. 10 లక్షలకు పెంచుతామని చెప్పి, ఇప్పటివరకు రూపాయి కూడా పెంచలేదని విమర్శించారు. రేపే జీవో విడుదల చేస్తామని మంత్రి పొన్నం సాక్షిగా మూడు నెలల కింద చెప్పిన రేవంత్‌రెడ్డి మోసం చేశారని దుయ్యబట్టారు. పొన్నం ను అడ్డంపెట్టుకొని గీత కార్మికులకు ద్రోహం చేస్తున్న రేవంత్‌కు పాలించే హక్కులేదని మండిపడ్డారు.

నిండా ముంచి పండుగలా?

- రైతు పండుగ పేరిట రేవంత్ గప్పాలు
- రూ.63 వేల కోట్ల మోసం
- బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): 'రైతులను నిండా ముంచి రైతు పండుగ పేరిట సీఎం రేవంత్‌రెడ్డి గప్పాలు కొడుతున్నారు.. ఏడాది పాలనలో రూ.63 వేల కోట్ల మోసం చేశారు' అంటూ బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈ మేరకు శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఏడాది పాలనలో రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ సర్కార్ రూ. 54 వేల కోట్లు ఖర్చు పెట్టామని ప్రచారం చేసుకోవడం విడ్డూరమని, రుణమాఫీ కింద రూ.40 వేల కోట్లకు గాను రూ.18 వేల కోట్లే మాఫీ చేసి రూ. 22 కోట్లు ఎగ్గొట్టిందని విమర్శించారు. రైతు భరోసా కింద రూ.22,800 కోట్లకు గానూ రూ.7600 కోట్లు, రైతు కూలీలకు రూ.14,400 కోట్లు, రైతు బోనస్ రూ.7,625 కోట్లకు గాను రూ.25 కోట్లే ఇచ్చి దగా చేసిందని దుయ్యబట్టారు. మక్క, పత్తి, వరి, పసుపు, ఎర్రజొన్న, జొన్నలకు కనీస మద్దతు ధర ఇవ్వకుండా మోసం చేసిందని, ధాన్యం సేకరణకు ఫుడ్ కార్పొరేషన్ ఇచ్చే నగదును కూడా తామే ఇచ్చినట్టు కాంగ్రెస్ నేతలు ఫోజులు కొడుతున్నారని విమర్శించారు.

రాడిసన్, మెరీడియన్ హోటళ్లు హౌసింగ్ బోర్డు పరం

హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): గచ్చిబౌలిలోని 19.95 ఎకరాల భూమిలో అభివృద్ధి చేసిన రాడిసన్, మెరీడియన్ హోటళ్లు సహా పలు వాణిజ్య, నివాస సముదాయాలు హౌసింగ్ బోర్డు స్వాధీనంలోకి వెళ్లిపోయినట్టు తెలుస్తున్నది. జాయింట్ వెంచర్ ఒప్పందంలో భాగంగా హౌసింగ్ బోర్డుకు చెల్లించాల్సిన మొత్తాన్ని యూనివర్సల్ సంస్థ గడువు పూర్తయినా చెల్లించకపోవడంతో ఒప్పందం రద్దయింది. సదరు ఆస్తులు తమ ఆధీనంలోకి వచ్చాయని, వాటిపై ఎటువంటి లావాదేవీలు జరపరాదని హౌసింగ్ బోర్డు హెచ్చరించింది. గచ్చిబౌలిలో హౌసింగ్‌బోర్డుకు ఐదు భాగాలుగా 19.95 ఎకరాల భూమి ఉంది. 2005 ఏప్రిల్‌లో యూనివర్సల్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ చేసుకొన్న హౌసింగ్ బోర్డు జనవరి 2006లో పవర్ ఆఫ్ అటార్నీ ఇచ్చింది. ఒప్పందం ప్రకారం హౌసింగ్ బోర్డుకు చెల్లించాల్సిన మొత్తాన్ని యూనివర్సల్ రియల్టర్స్ చెల్లించకపోవడంతో ఈ ఒప్పందాన్ని రద్దుచేసినట్టు హౌసింగ్ బోర్డు ప్రకటించింది. తమతో కుదుర్చుకున్న ఒప్పందం రద్దయినందున ఈ ఆస్తులపై ఎటువంటి లావాదేవీలు జరపరాదని, వీటిపై ఎటువంటి రుణాలు ఇచ్చినా, ఏమైనా ఒప్పందాలు చేసుకున్నా అవి చెల్లవని అధికారులు స్పష్టంచేశారు.

అక్రమాస్తులు 190 కోట్లు

- భారీగా అక్రమ సంపాదన
- ఇరిగేషన్ ఏఈఈ అక్రమాస్తులు
- మేలో ఏసీబీకి చిక్కిన నికేశ్
- లోతుగా అధికారుల దర్యాప్తు
- స్థిరాస్తుల పత్రాలు, బంగారం స్వాధీనం

హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): నీటిపారుదలశాఖలో పదేండ్లలో భారీగా లంచాలు మేసిన ఓ అవినీతి తిమింగలం గుట్టును అవినీతి నిరోధకశాఖ రట్టుచేసింది. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హెరూర్ నికేశ్‌కుమార్ అక్రమాస్తుల చిట్టాను అవినీతి నిరోధకశాఖ బయటపెట్టింది. నీటిపారుదలశాఖలో ఉద్యోగిగా లంచాలు తీసుకుంటూ నికేశ్ కూడబెట్టిన ఆస్తుల వివరాలపై ప్రకటన విడుదల చేసింది. నికేశ్ ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్టు సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు నికేశ్‌కుమార్ బంధువులు, బినామీల ఇండ్లు సహా 19 చోట్ల ఏకకాలంలో సోదాలు జరిపారు. 5 ఇండ్ల స్థలాలు, కొల్లూరులో 15ఎకరాల వ్యవసాయభూమి, మొయినాబాద్‌లో మూడు ఫామ్‌హౌజ్‌లు, ఖరీదైన మూడు విల్లాలు, 6 ప్లాట్లు, 2 వాణిజ్య స్థలాల పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. వీటి మార్కెట్ విలువ రూ. 17,73,53,500 ఉంటుందని, బహిరంగ మార్కెట్‌లో రూ.190 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అధికారులు మరో 9చోట్ల సోదాలు నిర్వహించేందుకు సిద్ధమైనట్టు తెలుస్తున్నది.

తీగలాగితే కదిలిన డొంక

హెరూర్ నికేశ్‌కుమార్ 2013 నుంచి నీటిపారుదలశాఖలో ఉద్యోగం చేస్తున్నాడు. భారీగా లంచాలు తీసుకుంటూ ఆస్తులు కూడబెట్టాడు. మణికొండ నెక్నాన్‌పూర్‌లో భవన నిర్మాణానికి, ఇరిగేషన్ అనుమతుల కోసం బాధితుడు ఉపేంద్రనాథ్‌రెడ్డి దరకాస్తు చేసుకున్నాడు. ఎన్‌వోసీ ఇవ్వడానికి ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భన్సీలాల్, అసిస్టెంట్ ఇంజినీర్ కార్తీక్, సెక్షన్ ఏఈ నికేశ్‌కుమార్ రూ.2.5 లక్షల లంచం డిమాండ్ చేశారు. రూ.1.5 లక్షలు ముందుగానే తీసుకున్నారు. మిగతా డబ్బు కోసం ఈ ముగ్గురు వేధిస్తుండటంతో ఉపేంద్రనాథ్‌రెడ్డి ఏసీబీని ఆశ్రయించాడు. ఈ ఏడాది మే 30న రంగారెడ్డి జిల్లా రెడ్‌హిల్స్‌లోని నీటిపారుదలశాఖ కార్యాలయంలో ఈ ముగ్గురికి బాధితుడు మరో రూ.లక్ష ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసును లోతుగా దర్యాప్తు చేయగా నికేశ్ కుమార్ అక్రమాస్తులు బయటపడ్డాయి.

పెద్దలతో లింకులు?

నికేశ్ లంచాలను నగదు కంటే ఎక్కువగా స్థిరాస్తుల రూపంలోనే తీసుకునేవాడని, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారులతోనూ సత్సంబంధాలు ఉన్నట్టు తెలుస్తున్నది. అలాగే ఎస్‌బీఐ ఖాతాలో భారీగా లావాదేవీలు జరిగినట్టు గుర్తించిన అధికారులు ఆ డబ్బులన్నీ ఎక్కడి నుంచి వచ్చాయి? ఎవరి ఖాతాలోకి వెళ్లాయి? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. లక్ష రూపాయల లంచం కేసులో పట్టుబడిన నికేశ్ చిట్టా 190 కోట్లకు చేరింది. ఇంకా సోదాలు జరగనున్నాయని భారీగా అక్రమాలు బయటపడే అవకాశం ఉందని ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి.

పెట్టుబడుల పేరుతో మోసాలు

- సామాన్యులతోపాటు సెలబ్రిటీలకూ టోకరా
- కోట్లు కొల్లగొట్టిన ఘరానా కేటుగాడి అరెస్టు

నిందితుడు కాంతిదత్ (ఫైల్)

బంజారాహిల్స్, నవంబర్ 30: సెలబ్రిటీలను బ్రాండ్ అంబాసిడర్లుగా పెట్టుకుని పెట్టుబడుల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఘరానా కేటుగాడిని జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. విశాఖపట్నంకు చెందిన కాంతిదత్ తొనంగి (30) గత నాలుగేండ్ల నుంచి అనేక స్టార్టప్ కంపెనీలను నెలకొల్పి పెద్ద ఎత్తున వ్యాపారాలు నిర్వహిస్తున్నట్టు జనాన్ని నమ్మించాడు. ఆ క్రమంలో సస్టెయిన్ కార్ట్ పేరుతో ఓ ఫ్లాట్‌ఫాంను ఏర్పాటు చేశాడు. దాని ద్వారా 1,100 బ్రాండ్లను విక్రయిస్తానని, పర్యావరణ హితమైన ఉత్పత్తులను ప్రోత్సహిస్తానని పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాడు. పలు రకాల ఉత్పత్తులకు హీరోయిన్లు కీర్తి సురేశ్, సమంత తదితర సెలబ్రిటీలను బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించుకుని పెట్టుబడిదారుల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేశాడు. కాగా, ఏడాది క్రితం ఓ ప్రముఖ ఆభరణాల సంస్థ ప్రారంభోత్సవంలో జూబ్లీహిల్స్‌కు చెందిన తిప్పల శ్రీజరెడ్డి అనే మహిళా వ్యాపారవేత్తకు పరిచయమైన కాంతిదత్.. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లో తృతీయ ఫైన్ జువెలర్స్ పేరుతో ఆభరణాల వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నానని, దానికి బాలీవుడ్ హీరోయిన్ పరిణీతి చోప్రాను బ్రాండ్ అంబాసిడర్‌గా తీసుకువస్తున్నానని నమ్మించాడు. తన సంస్థలో పెట్టుబడి పెట్టాలని కోరగా.. రూ.2.5 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు శ్రీజరెడ్డి అంగీకరించారు. దీంతో తృతీయ జువెలర్స్‌లో తనతోపాటు శ్రీజరెడ్డిని డైరెక్టర్‌గా చేర్చుకున్న కాంతిదత్.. పరిణీతి చోప్రాకు పారితోషికం ఇవ్వాల్సి ఉంటుందని చెప్పి స్టోర్ ప్రారంభానికి ముందే శ్రీజరెడ్డి నుంచి రూ.1.5 కోట్లు తీసుకున్నాడు. నిరుడు సెప్టెంబర్‌లో ఆ స్టోర్ ప్రారంభం కోసం పరిణీతి చోప్రాను తీసుకువచ్చిన కాంతిదత్.. ఆమెకు ఇవ్వాల్సిన పారితోషికాన్ని ఇవ్వకుండా ఆ డబ్బును తన సంస్థలో పెట్టుబడి పెట్టేలా ఒప్పించాడు. దీంతో స్టోర్ ప్రారంభానికి వచ్చిన పరిణితి చోప్రా.. తన పారితోషికాన్ని కూడా తృతీయ జువెలర్స్‌లో పెట్టుబడి పెట్టినట్టు ప్రకటించడంతో అక్కడే ఉన్న శ్రీజరెడ్డి షాక్‌కు గురయింది. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే పరిణితి చోప్రాను భాగస్వామిగా చేర్చుకోవడంతో తాను ఇచ్చిన రూ.1.5 కోట్లు ఏం చేశావని ప్రశ్నించింది. ఆ తర్వాత వారం రోజుల్లోనే శ్రీజరెడ్డి సంతకాలను ఫోర్జరీ చేసి, ఆమె రాజీనామా చేస్తున్నట్టు కంపెనీల రిజిస్ట్రార్ లేఖను పంపిన కాంతిదత్.. శ్రీజరెడ్డి స్థానంలో తన తల్లి శ్రీదేవి డైరెక్టర్‌గా చేర్చుకున్నాడు. కొన్నాళ్ల తర్వాత ప్రవీణ్ అనే వ్యక్తిని డైరెక్టర్‌గా చేర్చుకుని రూ.5.8 కోట్లు వసూలు చేశాడు. ఈ విషయాలను తెలుసుకున్న శ్రీజరెడ్డి.. జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఫోర్జరీ, చీటింగ్ తదితర సెక్షన్ల కింద కేసు నమోదైంది. పరారీలో ఉన్న కాంతిదత్‌ను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. కాగా, కాంతిదత్‌పై ప్రవీణ్‌రెడ్డి ఇప్పటికే సీసీఎస్‌లో ఫిర్యాదు చేయడంతో అక్కడ కూడా కేసు నమోదయినట్టు తెలుస్తున్నది. ఒక్క జూబ్లీహిల్స్‌లోనే కాంతిదత్ రూ.40 కోట్లకుపైగా మోసాలకు పాల్పడినట్టు ప్రాథమిక విచారణలో తేలింది.

'నర్సింగ్'లో అక్రమాలు!

- ఇష్టారాజ్యంగా డిప్యూటేషన్లు
- సీనియర్లను కాదని జూనియర్లకు ఇచ్చారని ఆరోపణలు
- టీచింగ్ ఫ్యాకల్టీ నియామకంపై సీనియర్ల మండిపాటు

హైదరాబాద్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ): వైద్యారోగ్య శాఖలో నర్సింగ్ ఆఫీసర్ల డిప్యూటేషన్లపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సీనియార్టీని పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారని నర్సింగ్ ఆఫీసర్లు మండిపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 16 ప్రభుత్వ నర్సింగ్ కాలేజీలను ప్రారంభించనున్నది. ఈ నేపథ్యంలో ఆయా కాలేజీల్లో బోధనా సిబ్బంది కోసం 84 మంది నర్సింగ్ ఆఫీసర్లను డిప్యూటేషన్‌పై నియమిస్తూ డీఎంఈ డాక్టర్ వాణి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఎస్సీ/బీఎస్సీ నర్సింగ్ అర్హత ఆధారంగా ఈ డిప్యూటేషన్లు ఇచ్చినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అయితే, ఈ జాబితాపై సీనియర్ నర్సింగ్ ఆఫీసర్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. సీనియర్లను పక్కనబెట్టి ఎలాంటి అనుభవం లేని, కొత్తగా ఉద్యోగాల్లో చేరినవారికి డిప్యూటేషన్లు ఇచ్చారని ఆరోపిస్తున్నారు. టీచింగ్ ఫ్యాకల్టీగా అవకాశం ఇవ్వాలని ఎంతో మంది సీనియర్లు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నారని, అయినా వాటన్నింటినీ పక్కన పెట్టి కావాలనే జూనియర్లకు అవకాశం ఇచ్చారని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ డిప్యూటేషన్లలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్నారు. హెల్త్ సెక్రటరీ, వైద్యశాఖ మంత్రి వెంటనే స్పందించి చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రోగ్రాం నేపథ్యంలో హడావుడిగా ఇచ్చాం..

డిప్యూటేషన్ల అంశంపై నర్సింగ్ విభాగం డీడీ విద్యుల్లతను వివరణ కోరగా.. నర్సింగ్ కాలేజీలను సీఎం ప్రారంభించే కార్యక్రమం నేపథ్యంలో హడావుడిగా ఉత్తర్వులు జారీ చేసినట్టు చెప్పడం గమనార్హం. దవాఖానల్లో సీనియర్ల అవసరం ఉన్నదని, అందుకే జూనియర్లకు అవకాశం ఇచ్చామని చెప్పుకొచ్చారు. డిప్యూటేషన్లు తాత్కాలికమేనని, రెండుమూడు నెలల తర్వాత పదోన్నతుల్లో భాగంగా ఆయా పోస్టులు భర్తీ చేయనున్నట్టు పేర్కొన్నారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను	వరుడు కావలెను
★బ్రాహ్మిణ్స్:30 Yrs, 5'9", B.Tech, MBA, Manager, 13 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229	★ బ్రాహ్మిణ్స్:24 Yrs, 5'3", B.Tech SWE, 7.5 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★కమ్మ:29 Yrs, 5'8", B.Tech, Team Leader, USA, 150 K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599	★కమ్మ:24 Yrs, 5'4", B.Tech, SWE, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
★రెడ్డి:27 Yrs, 6'2", Engineering DATA Engg, USA, 160K P/A, 100 Cr. గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888	★రెడ్డి:27 Yrs, 5'6", B.Tech., M.S. SWE, USA, 100K P/A గల వధువుకు వరుడు కావలెను. 9246960888
★కాపు:30 Yrs, 5'10", B.Tech., (IIIT) DATA Engg., 47 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444	★కాపు:26 Yrs, 5'5", B.Tech., SWE, 32 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9010051444
★మున్నూరుకాపు:30 Yrs, 6 Ft, B.Tech., MBA, Govt. Bank, Asst. Manager, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999	★పద్మశాలి:25 Yrs, 5'2", B.Tech., SWE, 8 Lakhs P/A గల వధువుకు వరుడు కావలెను. 7207930999
★పద్మశాలి:32 Yrs, 5'7", B.Tech, MS, SWE, USA, 120K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777	★గౌడ్స్:26 Yrs, 5'5", B.Tech., SWE 21 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★గౌడ్స్: 29 Yrs, 5'10", B.Tech, SWE, 14 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229	★మున్నూరుకాపు:28 Yrs, 5'6", MS, SWE, USA, 120K P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
★ముదిరాజ్: 29 Yrs, 5'8', B.Tech., SWE, 10 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599	★ముదిరాజ్:27 Yrs, 5'4", B.Tech, SWE, 35,000/- P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★SC మాల:30 Yrs, 5'8", B.Tech., Govt. Employ, 9 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888	★SC మాల: 26 Yrs, 5'3" MBA SWE, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★SC మాదిగ: 32 Yrs,5'10", M.S., SWE, USA, 115 K P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9010051444	★SC మాదిగ: 28 Yrs, 5'3", MBA, HR, 30,000/- P/M గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444

వేదికలు
★ఫ్రీ: అన్ని కులముల/మొదటి/రెండవ/లేటు...వధువు/వరుల వివాహ సంబంధములకై మీ ఫొటో, బయోడేటా, మా వాట్సాప్ నెంబరు (9291503949)కు పంపించగలరు. ''మా సేవ'' మ్యారేజ్ బ్యూరో (Since 1998) Ph: 9291503949
★ఫ్రీ రిజిస్ట్రేషన్: కాపు, మున్నూరుకాపు వధూ వరులకు స్వయంవరం, 15 డిసెంబర్ 2024. వేదిక: కమలానగర్ వెల్ఫేర్ ఆఫీస్. ECIL, HYD-062, Time: 10 AM to 4 PM. Ph: 9704656103, (9533608887-WhatsApp)
★ Sri Shakti Ganesh Marriage Bureau. Events,Catering (ALL HINDU CASTES) Ph: 7095422426, 9705490653

వధువు కావలెను
★CASTE NO BAR:46 Years, Divorced, 5'5", Finanacially Well Settled, Working in MNC, Monthly Salary Rs.1,50,000/- Looking Bride for Suitable decent Family. Direct: 9696756789
★కోమట్లు లేక బి.సి. అమ్మాయి కావలెను. కోమట్ల అబ్బాయి 36, M.Sc., ప్రైవేట్ లెక్చరర్, వ్యవసాయం, 30 వేలు, ఆస్తి 50 లక్షలు, నల్లగొండ.సెల్: 9121325068.

వరుడు కావలెను
★పద్మశాలి-Caste No Bar: 1st or 2nd Match, 43 Yrs, 5'3" డిగ్రీ గల వధువుకు Hyd, USAలో స్థిరపడిన వెల్ సెటిల్డ్ జాబ్/బిజినెస్ చేస్తున్న వరుడు కావలెను. సెల్: 7673926517

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857